తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

28 జనవరి 2025

సంపుటి : 217

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## రాహుల్ వెన్నంటి

# నడుస్తున్నాం



- ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధం
- నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర
- కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందీ
- బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాట
- ఇండోర్ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి

రాజ్యాంగ పరిరక్షణకు తామంతా పోరాడుతున్నాం

**ఇండోర్,తరంగాలు**

రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. -మిగతా 3 లో






## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ

# యువత కీలక భూమిక

- వీరి భాగస్వామ్యం లేకుండా అభివృద్ధిని ఊహించలేం
- ఎన్‌సిసి ర్యాలీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

**న్యూఢిల్లీ,**

ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక వహిస్తోందని, వీరి భాగస్వామ్యం లేకుండా ప్రపంచాభివృద్ధిని ఊహించలేమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దశాబ్దాలుగా దేశ యువత ఎదుర్కొంటున్న సమస్యలను -మిగతా 3 లో



## అమెరికాలో అక్రమ

# వలసదారుల వేట

- గురుద్వారాల్లోనూ భారీగా తనిఖీలు
- ట్రంప్ నిర్ణయంపై సిక్కుల ఆందోళన

**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికాలో అక్రమంగా ఉన్న వారిని బలవంతంగా అమెరికా నుంచి బహిష్కరిస్తున్నారు. తాజాగా ట్రంప్ ఆదేశాలతో అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీలోని గురుద్వారాలలో -మిగతా 3 లో

## కేంద్ర పథకాల పేర్లు

# మార్చితే ఊరుకోం

మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి
- మీడియాతో మాట్లాడుతూ బండిసంజయ్



**హైదరాబాద్,తరంగాలు**

మీ పథకాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం -మిగతా 3 లో



## కాంగ్రెస్ పార్టీపేదల పక్షాన

# నిలుస్తుంది

- మోదీ సర్కార్‌కు వ్యాపారులే ముఖ్యం
- జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో రాహుల్

**ఇండోర్,**

కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలో ఉన్న తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. -మిగతా 3 లో



# తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

- ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం
- 6,15,677 మంది అర్హులకు లబ్ధి
- రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల

**హైదరాబాద్,**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. -మిగతా 3 లో



## ప్రయాగ్ రాజ్‌లో అమిత్‌షా

- స్వాగతం పలికిన సీఎం యోగి తదితరులు
- కుంభమేళాలలో స్నానమాచరించిన అమిత్ షా

**ప్రయాగ్‌రాజ్**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా కు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం -మిగతా 3 లో

# సుప్రీంకోర్టులో జగన్‌కు ఊరట



- బెయిల్ రద్దు పటిషన్ తిరస్కరించిన ధర్మాసనం
- కేసును బదిలీ చేయాల్సిన అవసర లేదని వ్యాఖ్య
- సుప్రీం తీర్పుతో రఘురామ పిటిషన్ ఉపసంహరణ

**న్యూఢిల్లీ,తరంగాలు**

సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భారీ ఊరట లభించింది.. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలంటూ.. -మిగతా 3 లో

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

- హామీల అమలుకు జెఏసి సమ్మె నోటీసు

**హైదరాబాద్,**

తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీల అమలు, సీసీఎస్, -మిగతా 3 లో



## చైతన్య విద్యాసంస్థలకు భారీ షాక్




హైదరాబాద్,తరంగాలు

మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను ఆహార భద్రతా విభాగం అధికారులు రద్దు చేశారు. గత శుక్రవారం శ్రీచైతన్య కిచెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేల మందికి భోజనం తయారు చేస్తున్న వంటగదిలో పాడైపోయిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు. కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు తేల్చారు. ఈ వంటగది నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఆహారం సరఫరా చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్నే హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నట్లు నిర్ధారించారు. కిచెన్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడంపై ఆహార భద్రతా విభాగం అధికారులు యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కిచెన్‌ను సీజ్ చేయాలని, ఫుడ్ లైసెన్స్ రద్దు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యాసంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్ రద్దు చేస్తూ ఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. వంటగదిలో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి ఆహారం తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు

-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
-సిఎస్‌కు నివేదిక ఇచ్చిన విద్యా కమిషన్




హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోన్న మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు చేయాల్సి ఉందని విద్యా కమిషన్ అభిప్రాయపడింది. నాణ్యమైన భోజనం పెట్టాలని కోరింది. ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వెలుగు చూసిన ఫుడ్ పాయిజన్ ఘటనలను దృష్టిలో ఉంచుకుని.. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలను విద్యా కమిషన్ సందర్శించింది. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన.. తదితర అంశాలను కమిషన్ పరిశీలించి ఓ నివేదికను రూపొందించింది. సీఎస్ శాంతికుమారికి కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు నివేదిక అందించారు. నివేదికలో ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూలో చేయాల్సిన మార్పులపై నివేదికలో పలు సూచనలు చేసింది. 'వారం వారం బిల్లులను చెల్లించాలి. ఇంటర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలి. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు అవసరమైన కాస్మొటిక్స్, ఇతరత్రా సామగ్రిని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి. ఇలా సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ విధానం వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించవచ్చు' అని నివేదికలో కమిషన్ పేర్కొంది.

## ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..

న్యూఢిల్లీ,తరంగాలు




బీజేపీ పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వచ్చింది. దీంతో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యూసీసీ ని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించింది. ఈ సందర్భంగా ప్రతి ఏటా జనవరి 27ని ఉత్తరాఖండ్‌లో యూసీసీ డేగా జరుపుకోనున్నట్లు సీఎం ప్రకటించారు. గతేడాది ఫిబ్రవరి 7న యూసీసీ బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం పొందింది. 2024, మార్చి 11 ఆ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఓకే చెప్పిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేశారు. ఉమ్మడి పౌర స్మృతి 2024 చట్టాన్ని ఈ ఏడాది జనవరిలో పూర్తిగా అమలు చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. దీని అమలు కోసం ప్రత్యేక పోర్టల్, మొబైల్ యాప్ ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లల సాధికారతే లక్ష్యంగా యూసీసీ అమలు ఉంటుందని సీఎం ధామి గతంలో తెలిపారు. కాగా, పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటి నుంచి గోవాలో ఉమ్మడి పౌరస్మృతి అమల్లో ఉంది.

# ఢిల్లీలో వేడెక్కిన రాజకీయాలు

రెండు మేనిఫెస్టోను విడుదల చేసిన ఆమ్‌ఆద్మీ పార్టీ




ముంబై, తరంగాలు

ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికలకు మరో తొమ్మిది రోజులే సమయం ఉండటంతో అధికార, విపక్ష పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇక అధికార ఆమ్ ఆద్మీ పార్టీ రెండో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇప్పటికే మధ్యతరగతి ప్రజల కోసం ఆప్ మేనిఫెస్టో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా 15 గ్యారెంటీలతో ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కొత్త మేనిఫెస్టో రిలీజ్ చేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన, ప్రజాసేవల్లో మెరుగుదల వంటి 15 కీలక వాగ్దానాలు చేశారు. ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని వెల్లడించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులకు ఉచిత బస్? సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. మెట్రో ఛార్జీల్లో 50శాతం రాయితీ ఇస్తామని హామీ ఇచ్చారు. 15 పోల్ గ్యారెంటీలు ఇవే.. ఉపాధి హామీ.. ప్రతి మహిళకు రూ.2,100.. నేరుగా బ్యాంకు ఖాతాకే నగదు జమ. సంజీవని యోజన పథకం కింద 60 ఏళ్లు పైబడిన వారికి ఉచిత చికిత్స (ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య చికిత్స), 24 గంటల నీటి సరఫరా, యూరప్ తరహాలో రోడ్లు, యమునా నదిని శుభ్రం చేస్తాం, డాక్టర్ అంబేద్కర్ స్కాలర్‌షిప్ పథకం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఢిల్లీ మెట్రోలో 50 శాతం రాయితీ అర్చకులు, గ్రంథులకు ఒక్కొక్కరికి రూ.18వేలు, కౌలుదారులకు ఉచిత విద్యుత్, నీరు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచటం,
రేషన్ కార్డుల మంజూరు, ఆటో, టాక్సీ, ఇ-రిక్షా డ్రైవర్లకు జీవిత బీమా, వారి కుమార్తె వివాహానికి రూ. 1 లక్ష సాయం, పిల్లలకు ఉచిత కోచింగ్, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి అరవింద్ కేజ్రీవాల్ ఏడు డిమాండ్లు లేవనెత్తారు. 'విద్యా బడ్జెట్‌ను రెండు నుంచి పది శాతానికి పెంచాలి, ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి. మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా ఉన్నత విద్యకు సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. ఆరోగ్య బడ్జెట్‌ను పది శాతానికి పెంచాలి, ఆరోగ్య బీమాపై పన్ను తొలగించాలి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర వస్తువులపై జీఎస్టీని తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. రైళ్లలో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ ఇవ్వాలి' అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ బడ్జెట్‌ను మధ్యతరగతి ప్రజలకు అంకితం చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# రైతు ఖాతాల్లోకి రైతు భరోసా జమ

రాష్ట్ర వ్యాప్తంగా 4,41,911 మంది ఖాతాల్లోకి నగదు
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



హైదరాబాద్, తరంగాలు

రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా జమ చేసే పక్రియ కొనసాగుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్ము విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు గాను రూ.530 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ఇస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రోజు 15,414 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల చెప్పారు. 'కొత్త కార్డుల్లో 51,912 మందికి ఫిబ్రవరి నుంచి రేషన్ పంపిణీ చేస్తాం. తొలి రోజు మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. పాత రేషన్ కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది పేర్లు చేర్చారు. 501 గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభమైంది. మొదటి రోజు 20,336 మంది భూమిలేని కూలీలకు నిధులు విడుదలయ్యాయి' అని తెలిపారు. ఈ ఏడాది రైతుభరోసా కింద ప్రతి ఎకరాకు రూ.12 వేలు ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మలచెప్పారు. భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రెండు విడతలుగా రూ.12 వేలు ఇస్తామని పేర్కొన్నారు. రైతులకు యాసంగికి పెట్టుబడి సాయం, కూలీలకు రూ.6 వేలు ఖాతాల్లో పడతాయని వివరించారు. సోమవారం నుంచి బ్యాంకుల్లో నగదు తీసుకోవచ్చన్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నా రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామన్నారు. అందుకు రూ.21 వేల కోట్లు చెల్లించామని ప్రకటించారు. పథకాల అమలు నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన అందరికీ పథకాలు వస్తాయని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఏడాదికి 3,500 ఇళ్లు మంజూరవుతాయని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామన్నారు.

## సూర్యాపేటలో మరో పరువు హత్య

సూర్యాపేట,తరంగాలు



సూర్యాపేటలోని మామిల్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి హత్యకు హత్యకు గురయ్యాడు. పిల్లలమర్రి సమీపంలోని మూసీ కాలవ కట్టపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పిల్లల మర్రికి చెందిన నవీన్, కృష్ణ స్నేహితులు. తరచూ పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి వస్తూ పోతున్న కృష్ణ నవీన్ సోదరి భార్గవిని ప్రేమించాడు. వీరి ప్రేమను భార్గవి తల్లిదండ్రులు అంగీకరించలేదు. దీంతో ఆరు నెలల క్రితం భార్గవిని కృష్ణ కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్గవి, కృష్ణ ఇద్దరూ సూర్యాపేటలో కాపురం పెట్టాడు. ప్రేమ పెళ్లిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారిని విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కులాంతర వివాహం చేసుకున్న బంటిపై భార్గవి సోదరుడు నవీన్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి ఫోన్ కాల్ అందుకున్న కృష్ణ భార్యకు ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లాడు. రాత్రి లేట్ అయినా కృష్ణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ నుండి పిల్లల మర్రికి వెళ్లే మూసి కెనాల్ కట్టపై కృష్ణ మృతదేహం పడి ఉంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో కృష్ణ బంధువులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. దుండగులు మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లు గుర్తులు కన్పిస్తున్నాయి. మృతుడి ఒంటిపై కమిలిన గాయాలున్నాయి. నిందితులను గుర్తించేందుకు పోలీసులు గాలిస్తున్నారు. భార్గవి సోదరుడు కోట్ల నవీన్ హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కృష్ణ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ హత్యకు ప్రేమ వివాహమే కారణమా, లేక పాత కక్షలే కారణమా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సుప్రీంలో ఉదయనిధికి ఊరట

సనాతన ధర్మంపై కేసు తోసిపుచ్చిన ధర్మాసనం



న్యూఢిల్లీ,తరంగాలు

సనాతన ధర్మంపై విమర్శలకు సంబధించిన కేసులో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. సనాతన ధర్మంపై వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన మూడు రిట్ పిటిషన్లను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఇవి ఎలా పరిగణనలోకి తీసుకుంటారని ప్రశ్నించిన జస్టిస్ బేలా ఎం.త్రివేదీ, జస్టిస్ ప్రసన్న బి.వరాలేలతో కూడిన ధర్మాసనం.. ఈ పిటిషన్లను తోసిపుచ్చింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు. అనంతరం తన వ్యాఖ్యలు ఎవరి మనోభావాలు దెబ్బతీసే ఉద్దేశంతో చేసినవి కావని పేర్కొన్నప్పటికీ.. హిందూ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలోనే ఉదయనిధిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సుప్రీం కోర్టులోనూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# రాహుల్ వెన్నంటి నడుస్తున్నాం

(మొదటి తరువాయి)

ఇండోర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం

(మొదటి తరువాయి)

లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు. "మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు. పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా అని అన్నారు. వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

(మొదటి తరువాయి)

రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు, ఓబీసీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని అన్నారు. సోమవారం ఇండోర్ లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యమని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తోందని అన్నారు. స్వాతంత్రోద్యమాన్ని అవమానపర్చేలా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అమిత్ షా సాక్షాత్తూ పార్లమెంటులోనే అంబేద్కర్ ను అవమాన పర్చారని అన్నారు. దేశంలో 90శాతం మందికి చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని, జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. రిజర్వేషన్లలో ముఖ్యంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో ప్రజలను లూటీ చేస్తోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ సందర్భంగా భాజపా , ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో స్వాతంత్ర్యం పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజలను మరోసారి బానిసలుగా మారుస్తున్నారని ఆరోపణలు చేశారు. 'ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ రాజ్యాంగంపై దాడికి పాల్పడుతున్నారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోంది. దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పరిస్థితులను భాజపా, ఆర్ఎస్ఎస్ మళ్లీ కోరుకుంటున్నాయి. దళితులు, వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, పేదలను మరోసారి బానిసలుగా మారుస్తున్నాయి. రాజ్యాంగం మారిన రోజు ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాహుల్ దేశ విద్యా వ్యవస్థ గురించి ప్రస్తావించారు. 'ప్రైవేటు వ్యవస్థలో విద్య, వైద్య రంగాల యాజమాన్యం ఎవరి చేతిలో ఉంది..? మన భారత విద్యా రంగం స్టాంపులు, సర్టిఫికేట్ల వ్యవస్థగా మారింది. సర్టిఫికేట్లు వస్తే.. ఉద్యోగాలు వస్తాయని కోట్లాది మంది ప్రజలు భావిస్తున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అలా చేస్తే మీ పిల్లలు దేశంలో ఎలాంటి ఉపాధి పొందలేరు. ఈ బిలియనీర్లు దేశ ఉపాధి వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఆర్ఎస్ఎస్ నేతలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. 'ప్రస్తుతం హస్తం పార్టీని తప్పుపడుతున్న ఆర్ఎస్ఎస్ నేతలు స్వాతంత్ర్యం కోసం ఎటువంటి పోరాటం కూడా చేయలేదు. పేదరికం, నిరుద్యోగం నుంచి ప్రజలు విముక్తి పొందాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

(మొదటి తరువాయి)

అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ÷ూసతి అరజీతిబిజీనాజీ: విద్యార్థులకు నాసిరకం భోజనం.. తీరు మార్చుకోని సెంట్రల్ కిచెన్ సిబ్బంద్ది ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో.. 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది.

## సుప్రీకోర్టులో జగన్‌కు ఊరట

మరోవైపు జగన్ పై ఉన్న కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు గతంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.. రఘురామ కృష్ణంరాజు పిటిషన్ పై జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల ధర్మాసనం విచారణ జరిపింది.. చివరకు ఆ పిటిషన్‌ను డిస్మస్ చేస్తున్నట్టు వెల్లడించింది.. ఇక, జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్ ను ఉపసంహరించుకున్నారు పిటిషనర్.. ఈ పరిణామాలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించినట్టు అయ్యింది..అయితే కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్‌ను కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించిన సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది. గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టు... రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ సుబ్రహ్మణ్యం కోర్టుకు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దు, కేసుల ట్రయల్ విచారణ ధర్మాసనం మార్పు చేయాలని రఘురామకృష్ణరాజు సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ వేశారు. గతంలో ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం విచారించగా.. ఆ తర్వాత జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ముందుకు వెళ్లింది.

## ప్రపంచాభివృద్ధిలో భారతదేశ యువత కీలక భూమిక

(మొదటి తరువాయి)

తొలగించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఢిల్లీలోని కరియప్ప గ్రౌండ్స్‌లో సోమవారంనాడు జరిగిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. ఎన్‌సీసీ డవలప్‌మెంట్‌కు గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పనితీరు తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని మోదీ అన్నారు. 170 సరిహద్దు ప్రాంతాలు, సుమారు 100 తీరప్రాంత సరిహద్దులకు ఎన్‌సీసీ క్యాడెట్లు విస్తరించారని, తద్వారా ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని చెప్పారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు'పై డిబేట్‌ను ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ క్యాడెట్లు కొనసాగిం చాలని, దేశ యువత భవిష్యత్తుకు ఏకకాలంలో ఎన్నికలు కీలకమని అన్నారు. ప్రతి నెలలోనూ ఎన్నికలు జరుగుతూ పోతుంటే కాలేజీలు, విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు సమయం ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. వికసిత్ భారత్' ఉద్దేశాలపై ఎన్‌సీసీ క్యాడెట్లతో సహా దేశ యవత దృష్టిసారించాలని మోదీ కోరారు. దేశ వికాశంతోనే భారత్ అంతర్జాతీయంగా ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు. 2014లో 14 లక్షల మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 20 లక్షలకు చేరుకుందని, వీరిలో 8 లక్షల మందికి పైగా మహిళలే ఉండటం గర్వకారణమని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫార్మ్‌డ్ యూత్ ఆర్గనైజేషన్‌గా ఎన్‌సీసీ నిలవడం, డిజాస్టర్ మేనేజిమెంట్‌తో సహా అన్ని రంగాలకు ఎన్‌సీసీ సేవలు విస్తరిస్తుండటం ముదావహమని చెప్పారు.

## అమెరికాలో అక్రమ వలసదారుల వేట

(మొదటి తరువాయి)

అక్రమ వలసదారుల్ని వేటాడుతున్నారు. అయితే, ఈ చర్యల్ని అనేక సిక్కు సంస్థలు విమర్శిస్తున్నాయి. ఇది తమ మతపరమైన స్థలాల పవిత్రతకు ముప్పుగా భావిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని గురుద్వారాలను సిక్కు వేర్పాటువాదులు, పత్రాలు లేని వలసదారులు సమావేశ స్థలాలుగా ఉపయోగించుకుంటున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొద్దిసేపటికే వలసదారులపై చర్యలు మొదలయ్యాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎఅఇ) మరియు కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (అఃఖ) అమలుపై బిడెన్ పరిపాలన మార్గదర్శకాలను రద్దు చేస్తూ, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాత్కాలిక కార్యదర్శి బెంజమిన్ హాఫ్‌మన్ ఒక ఆదేశాన్ని జారీ చేశారు. బైడెన్ హయాంలో గురుద్వారాల వంటి ప్రార్థనా స్థలాల్లో, సున్నితమైన ప్రాంతాల్లో ఇలాంటి చర్యల్ని పరిమితం చేసింది. ఇప్పుడు ట్రంప్ అధికారంలోకి రావడంతో గురుద్వారాలను కూడా అధికారులు వదిలిపెట్టకుండా తనిఖీ చేస్తున్నారు. ఈ చర్యలు ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడానికి, యూఎస్‌లోకి అక్రమంగా ప్రవేశించిన హత్యలు, రేపిస్టులను పట్టుకోవడానికి అవకాశం ఇస్తుందని ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. అరెస్టులను నివారించడానికి నేరస్తులు ఇకపై అమెరికాలోని పాఠశాలలు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో దాక్కోలేరని చెప్పింది. ఈ పరిణామాలపై సిక్కు అమెరికన్ లీగల్ డిఫెన్స్ అండ్ ఎడ్యుకేషన్ విధాన మార్పుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ చర్యలతో గురుద్వారాలను తనిఖీ చేయడంపై తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. గురుద్వారాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాకుండా, సమాజానికి సాయం చేస్తున్నాయని చెప్పారు. ప్రార్థనా స్థలాలతో పాటు ఆసుపత్రులు, పాఠశాలలు మరియు సామాజిక సేవా ప్రదాతలు వంటి ప్రాంతాలకు రక్షణను తొలగించిన విధాన మార్పును సిక్కు కూటమి కూడా విమర్శించింది.

## ప్రయాగ్ రాజ్‌లో అమిత్‌షా

(మొదటి తరువాయి)

చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. పుణ్యస్నానం కోసం ప్రత్యేక విమానంలో ప్రయాగ్‌రాజ్ చేరుకున్న అమిత్ షాకు సిఎంయోగి ఆదిత్యనాథ్, ఆయన మంత్రిర్గ సహచరులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక బిజెపి నేతలు కూడా అమిత్ షాను స్వాగతించారు. మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 26 వరకు మొత్తంగా 45 రోజుల పాటు జరగనుంది. విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తున్నారు. ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు(అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించిందని అంచనా. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

(మొదటి తరువాయి)

పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు. ' మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలి. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయి. వాటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించడం లేదు. యూనియన్లు రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారు.' అని జేఏసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కనుక జరిగితే.. వేలాది మంది ఆర్టీసీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రతిపాదనను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల కార్యక్రమాలకు ఆకర్శితులై 5000 ల విలువైన టీ షర్టలు అందచేత

-ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు




**జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలకు ఆకర్షితులై ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు 5000 విలువైన విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేయడం జరిగింది. వారికి మా పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ, అదే విధంగా కూరేళ్ల స్పెషల్ ఆఫీసర్ సంతోష్ కుమార్, కూరెళ్ళ ఉప్పలయ్య, ఉప్పల మచ్చగిరి, గడ్డం అశోక్ విద్యార్థులు చేసిన ముత్యాలకు ఆకర్షితులై ఐదు వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. వారికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల బృందం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గడ్డం అశోక్,ఎఎపీఎస్ చైర్మన్లు రాములమ్మ భారతమ్మ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దామోదర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ ,మౌనిక, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అంధేవిధంగా చూడాలి



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. కావున ఇందిరమ్మ సంక్షేమ పతకాలు అందరికి అందేవిదంగా కృషి చేయాలనీ, అరుహులుగా కొంత మంది ఎంపిక కాకపోవడంతో వారినీ కూడా ఎంపిక చేసి అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఎవ్వరైతే లబ్ది పొందలేదో వారి తరుపున గ్రామ పెద్దలు అందరి సహకారంతో సోమవారం రోజు ఎంపీడీఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎంపీడీఓ స్పందించి అరుహులు ఐనా వారందరికీ అన్నివిధాలుగా ఇందిరమ్మ సంక్షేమ పతకాలు అందే విదంగా ప్రయత్నం చేస్తామని తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ ప్రజలు పాలుగొనడం జరిగింది.

## సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యలయంకి శంకుస్థాపన



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పల్లెర్ల గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ పార్టీ కార్యాలయం నిర్మాణానికి సోమవారం రోజున శంకుస్థాపన చేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ నాయిని నరసింహ రెడ్డి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, శ్యామల నరసింహ, లగ్గాని రమేష్, గ్రామ కార్యదర్శి గున్నేబోయిన స్వామి, నాయిని యాదిరెడ్డి, నాయిని రామురెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎస్కే హైమద్, ఎస్కే మహమ్మద్, సంగపాక స్వామి, లోడి గోపాల్, కొమ్ము ఎల్లయ్య, నాయిని రాజిరెడ్డి, నోముల స్వామి, వస్తూప్పుల పుల్లయ్య, నాయిని మోహన్ రెడ్డి, నాయిని ఉమేష్, జమ్ముల శ్రీనివాస్ రెడ్డి,కానుకుంట్ల నర్సయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గిరిజన హక్కులను కాపాడాలి





-రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 27(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని గౌరవించి షెడ్యూల్ ఏరియా గిరిజన హక్కులను కాపాడాలని, టీఏసీ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి జిఓ 3 స్థానంలో కొత్త జీఓను తీసుకురావాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టిజిటిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లోతువాగు ఎస్సార్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ భూక్య శంకర్ నాయక్ అధ్యక్షతన టిజిటిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలోత్ రామారావు హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది.జనవరి 26 రోజు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి షెడ్యూల్ ఏరియా గిరిజన హక్కులను కాపాడాలని టీఏసీ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి జిఓ 3 స్థానంలో కొత్త జీఓ తీసుకురావాలని కోరారు.పదవి విరమణ వయసు పెంపు ఆలోచనను విరమించి 61 సంవత్సరాల నుండి 58 సంవత్సరాలకు కుదిస్తే బాగుంటుందని యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి కోరారు.తెలంగాణ రాష్ట్రంలో 604 మండలాలలకు గాను ఉన్న 44 ఏజెన్సీ మండలాలల గిరిజన హక్కులను భారత రాజ్యాంగానికి లోబడి షెడ్యూల్ 5, 6 ప్రకారం పరిరక్షించాలని కోరారు.317 స్పౌజ్ బదిలీల విషయంలో అందరికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. పిఆర్సి ని 45 శాతం ఫిట్మెంట్ తో వెంటనే ప్రకటించాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలిపారు. జిఓ 29 వలన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని వెంటనే ఈ జిఓ ను రద్దు చేయాలని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని,10 శాతం రిజర్వేషన్ అనేది ఓపెన్ కోటా నుండి తీసుకోవాలని కోరారు.అనంతరం తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఎలక్షన్ కమిటీ సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక జరిగేలా చేశారు. ఎలక్షన్ కమిటీ సభ్యులు బి.శంకర్ ,యన్.శోభన్, బి.బిచ్చ,మోహన్ లాల్, వి.జ్యోతి, హీరాలాల్ పర్యవేక్షణలో జరిగింది.కమిటీ ఎన్నిక...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులుగా వాంకుడోత్ రమేష్ బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా భూక్య శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా గోల్డ్ వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.హాతీరాం, యం.బిచ్చ,గౌరవ సలహాదారుడు బి.శంకర్,రాష్ట్ర నాయకులు శోభన్, బన్సీలాల్, బిచ్చా, హరి, బాలు, రమేష్, రామ్ సింగ్, వీరన్న, రవికుమార్, కిషన్, హీరాలాల్, పూల్సింగ్, నర్సింహారావు, లక్ష్మణ్, రామచందర్, గణేష్, సర్వన్, బాలాజీ, చందు, మంగిలాల్, రాంజీ, జంకిలాల్, కిషన్, రాము, రాజేష్, మోహన్ నాగేశ్వరరావు, భిక్కులాల్, భావసింగ్, తారాచంద్, రవికుమార్, మాలు, రవీందర్, కబిర్దాస్, గోపి, మాన్సింగ్, లచ్చు, గోపి, భిక్షం, మురళి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి





-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్ డిమాండ్

**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకి సిపిఐ ప్రతినిధి వర్గంతో పాటు అర్హులతో ప్రజావాణిలో మెమోరాండం సమర్పించడం జరిగింది.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ కలెక్టర్ తో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఏర్పాటు చేసినారని ఇట్టి ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని ఈనెల 21 నుండి 24 వరకు జరిగిన గ్రామ వార్డు సభలలో జాబితాలో పేర్లు రానటువంటి వారు చాలామంది ఉన్నారని అద్దె ఇంట్లో ఉంటున్న వారు పెంకుటిల్లు రేకుల ఇల్లు దివ్యాంగుల వారికి జాబితాలో చదివిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఇప్పటికైనా ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి వాస్తవికంగా ఎవరికి ఇల్లు లేదు అని పరిశీలన చేసి ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరినారు.సెల్ ఫోన్లో ఫోటోలు తీసిన ప్రకారంగా చాలామంది అనర్హులుగా ఉన్నారని ఈ పరిస్థితులు భువనగిరి మండలం మరియు పట్టణంలో పరిశీలన సమగ్రంగా జరగలేదని ఇప్పటికైనా కొత్త దరఖాస్తులు పాత దరఖాస్తులు పునః పరిశీలన చేసి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారిని కోరినారు. ఈ మెమోరాండం కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, అర్హులు ఎండి రేష్మ, తస్లీమా బేగం, ఉడుత రమేష్, బొజ్జ కరుణాకర్, మచ్చ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎంపీడీవోకి వినతి పత్రం



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఇంద్రమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజమైన లబ్దారునికి ఇండ్లు మంజూరు కాలేదని రిసర్వే చేయించి లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నాలుగు పథకాలు మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చూడాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్పోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవై మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడ్ మహేష్, భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, శ్యామల నరేష్ , పరకాల రాంబాబు, సూర్య , కోసన నరేష్, బొంత పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిభిరం



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో "ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం " మరియు "దూడల ప్రదర్శన " నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఈవో డాక్టర్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది.పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగింది.ఈ శిభిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరియు వ్యాధి బారిన పడకుండా సకాలంలో టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పశు వులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది. పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్,జెవివో రేఖ, మల్లేశం, ఉపేందర్, వెంకటరమణ గోపాల మిత్రలు శ్రీశైలం, మల్లేశం, స్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధభేరి ప్రచార రథాలు ప్రారంభం





**-గ్రామ స్థాయికి బీసీ ఉద్యమాన్ని తీసుకెళ్లేందుకు ఈ సభ దోహదపడుతుంది**
**-రాజకీయ యుద్ధభేరి సభకు లక్షలాదిగా తరలిరావాలి**
**-బీసీ నేత,మాజీ కూడా చైర్మన్ ,టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్**

**హనుమకొండ,జనవరి 27, తరంగాలు :** హలో బిసి ,చలో వరంగల్ నినాదంతో ఫిబ్రవరి 2వ తేదీన హనుమకొండ జిల్లా ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కళాశాల వేదికగా నిర్వహించనున్న రాజకీయ యుద్ధభేరి ప్రచార వాహనాలను సోమవారం హనుమకోండ జిల్లా రాంనగర్ లోని బిసి భవన్ లో రాజకీయ యుద్ధభేరి ప్రచార రధాలను బీసీ నేత,మాజీ కూడా చైర్మన్ ,టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ మాట్లాడుతూ వరంగల్, హన్మకొండ, ఖాజీపేట తో పాటు శివారు గ్రామాల్లో ఈ వాహనాలు ప్రచారం చేస్తాయని ఆయన తెలిపారు. గ్రామ స్థాయికి బీసీ ఉద్యమాన్ని తీసుకెళ్లేందుకు ఈ సభ దోహద పడుతుందన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బీసి సంఘాలు ఈ సభకు మద్దతు పలుకుతున్నాయన్నారు. లక్షలాది మంది పైగా సభకు తరలిరావాలని సుందర్ రాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు గడ్డం బాస్కర్, మాదం రజని కుమార్,బోనగాని యదగిరి గౌడ్, గిరబోయిన రాజయ్య యాదవ్ , సిద్దిరాజు యాదవ్ పులిరజనికాంత్ ,బుట్టి శ్యాం యాదవ్ , బోయిని బిక్షపతి యాదవ్, దోంగల చెన్నమల్లు, వెంకటేశ్వర్లు , అబ్బగాని సత్యనారయణ, బోంగు రాజు, పెద్ద ఎత్తున బిసి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు







**-అర్హులందరికీ రేషన్ కార్డ్,ఆరోగ్యశ్రీ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది**
**-నిలకలేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు**
**-నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది**
**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ఐనవోలు, 27జనవరి, తరంగాలు :** పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామం నందు మండల పరిధిలో అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకున్న 41 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు 11 లక్షల 34వేల 500 రూపాయల విలువ చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని గతంలో ఎమ్మెల్యేలు, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా చెక్కులు అందజేయడం జరుగుతుందన్నారు.పేద ప్రజలకు సంక్షేమ పథకాలకు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం,సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేసామని అన్నారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. పారదర్శకంగా సర్వేలు జరుగుతున్నాయి.పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమం పథకం అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది. మాజీలందరు పోలీసుల మీద నమ్మకం లేదు అనడం సిగ్గుచేటు అన్నారు.రైతు రుణమాఫీ రానివాళ్లకు మళ్లీ పునః పరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని చూస్తున్నాం.రేషన్ కార్డ్,ఆరోగ్యశ్రీ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిలకలేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు గడ్డం సాయి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మాగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రూపిరెడ్డి సాయిరెడ్డి,కంటెస్టెడ్ జడ్పీటీసీ పోలేపల్లి బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గంటా నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, రాయపురం సాంబయ్య, పోలేపల్లి శంకర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే ప్రజల ప్రభుత్వం

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్**



**పర్వతగిరి (జనవరి 27) తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి చేరేంతవరకు ప్రతి ఒక్క కార్యకర్త నిద్రపోకుండా శ్రమించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం యందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత టిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్, లక్ష రూపాయల రుణమాఫీ అని హామీ ఇచ్చి, ఇదిగో వచ్చే అదిగో వచ్చే అంటూ 10 సంవత్సరాల పాటు కాలం వెళ్లదీసిన టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా ఫోటోకో మాట గడియకో మాట చెప్పే ప్రభుత్వం మాది కాదని, మాది ప్రజలను ఆదుకునే చేతల ప్రభుత్వం అని అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలను కొన్ని గ్రామాలకే పరిమితమని కొంతమంది టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, కానీ రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు ప్రభుత్వం ఇస్తున్న ప్రతిఫలాలు అందేంతవరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిద్రపోదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రమించి ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా పనిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ సరోజన లక్ష్మీ నాయక్, సీనియర్ నాయకులు దండేపల్లి సైదులు, దొనికి కొమురయ్య, యూత్ నాయకులు నరెడ్ల సంతోష్, కొమ్ము రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అక్కల అనిల్, గడ్డం శ్రీనివాస్, యాకోబు నాయక్, మంగ్యా నాయక్, విజయేందర్ తదితర కాంగ్రెస

# పూజారి లక్ష్మీనారాయణ మృతి



**వరంగల్ జిల్లా ప్రతినిధి,జనవరి 27,(తరంగాలు)** వరంగల్ నగరంలోని 14 డివిజన్ ఇందిరమ్మ కాలనీ (ఫేస్ టు) గ్రామానికి చెందిన హనుమాన్ పూజారి మాడిశెట్టి లక్ష్మీనారాయణ వయస్సు 60 సంవత్సరాలు సోమవారం మృతి చెందారు. ఇందిరమ్మ (ఫేస్ టు)కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వరంగల్ భాషా భాయ్ సమాచారం ఇవ్వగా 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ వారి నివాసానికి వెళ్లి భౌతికాయానికి పూలమాలవేసి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో పెద్దదిక్కు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్,ఎస్టీ సెల్ డివిజన్ ప్రెసిడెంట్ పులిచేరి రామకృష్ణ,ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని, బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్, ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్, ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, సీనియర్ నాయకులు సౌరం సుభాష్,సౌరం అభిలాష్, కోగిల సుధాకర్,కోలేపాక సత్యం దస్రు నాయక్, పురాణం రవి,గంధం సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా చవనబోయిన సందీప్



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 27, (తరంగాలు):** యూత్ కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి గా చవనబోయిన సందీప్ ప్రకటించిన జాఫర్గడ్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ మాజిఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జఫర్గడ్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జఫర్గడ్ గ్రామానికి చెందిన సందీప్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చవనబోయిన సందీప్ మాట్లాడుతు నా ఎన్నికకు సహకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య,రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్,నియోజకవర్గ అధ్యక్షులు ఇల్లందుల విజయ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్, స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి,జిల్లా నాయకులు బానోతు రాజేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు , బజ్జూరి మణికంత్ ,మాజీ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య గారికి ,మాజీ ఎంపీటీసీ 2 ఇల్లందుల స్రవంతి మొగిలి,మాజీ వార్డ్ నెంబర్ కుక్కల సారంగపని , కుల్ల రాజు ,టౌన్ అధ్యక్షులు సముద్రాల సత్తయ్య ,ఉల్లి శివరాజు ,మండల్ యువ నాయకుడు అన్నబోయిన నాగరాజు ,మండల కాంగ్రెస్ నాయకులకు నాతోటి కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు నాకు అప్పగించిన పదవికి న్యాయం చేస్తానని అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి చేర్చే విధంగా కృషి చేస్తారని నేను తెలియజేస్తున్నాను.

# ప్రైవేటు ఉద్యోగులకు భరోసా ఏది.

**-ప్రైవేట్ ఉద్యోగుల జీవితాలకు భరోసా ఏది మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం డిమాండ్..**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 27 (తరంగాలు)** గవర్నమెంట్ జాబ్ చేసేవాళ్ళకి జాబ్ సెక్యూరిటీ ఉంటుంది .. రిటైరయ్యాక పెన్షన్ వస్తుంది.రాజకీయ నాయకులకు సంపాదించిన ఆస్తులుంటాయి.ఎమ్మెల్యే ,ఎంపీ అయితే పెన్షన్ వస్తుంది.వ్యాపారస్తులకు వ్యాపారం అలాగే ఉంటుంది.మరి ప్రైవేట్ ఉద్యోగుల జీవితాలకి భరోసా ఏంటి.నెలనెలా వచ్చే జీతం కుటుంబ పోషణకే సరిపోతుంది .. సేవింగ్స్ అంతంత మాత్రమే ఉంటాయి.గ్యారంటీ లేని ఉద్యోగం.మంచి వయసులో ఉన్నపుడు విలువైన సమయం , తెలివితేటలు అన్నీ ఆయా ప్రైవేట్ సంస్థలకే ధారపోస్తారు.. అన్నీ వాడుకుని ఒక ఏజ్ కి వచ్చాక మీ అవసరం లేదని సంస్థలు గెంటేస్తాయి. మరి ప్రైవేట్ ఉద్యోగుల జీవితాలకి భరోసా ఎక్కడ. ఉద్యోగాలు చేసేప్పుడు తెలివితేటలతో మంచి పొజిషన్ కు వెళ్లి లేదా ఉద్యోగం చేస్తూనే ఇంకో బిజినెస్ చేసి లేదా ఇన్వెస్ట్ చేసి సంపాదించేవారు కొద్దిమంది మాత్రమే ఉంటారు.90 శాతం నెలాఖరుకు వచ్చే జీతం కోసం ఎదురు చూసేవాళ్లే ఉంటారు.కొన్ని దేశాల్లో ఇలా ఉద్యోగం పోయిన వారికి ప్రభుత్వం బతకడానికి సౌకర్యం కల్పిస్తుంది. ఇండియాలో ప్రైవేట్ ఉద్యోగి ఉద్యోగం చేస్తున్నపుడు ట్యాక్స్ వసూలు చేసే ప్రభుత్వాలు అదే ఉద్యోగి ఉద్యోగం పోయి రోడ్డున పడ్డప్పుడు మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవు అటు వాడుకుని వదిలేసే సంస్థలు ట్యాక్స్ లు పిండుకుని పట్టించుకుని ప్రభుత్వాల వల్ల ఎంతోమంది ప్రైవేట్ ఉద్యోగులు నరకం అనుభవిస్తున్నారు.. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు .. ప్రైవేట్ ఉద్యోగుల జీవితాలకు భరోసా కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.. అన్ని రాజకీయ పార్టీలు దీనిపై ఆలోచించాలి. లయన్ మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం ఆవేదన వ్యక్తం చేశారు.

# మోర్పిరాల గ్రామంలో దొంగల అలజడి



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోరిపిరాల గ్రామంలో మారెమ్మ ఆలయంలో అమ్మవారి( 80) తులాల వెండి కిరీటం, పుస్తేలతాడు, హుండిలోని నగదును దొంగలు చోరీ జరిగిందన్న గ్రామస్తులు. పోలీసులు సమాచారం అందుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

**-యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తీగల నాగరాజ్**



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 27,(తరంగాలు):** ప్రజా వాగ్గేయ కారుడు గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి. తెలంగాణ ప్రభుత్వం, పద్మశ్రీ, పద్మ భూషణ్ లల్లో తెలంగాణ రాష్ట్ర పై వివక్షే. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి తెలంగాణ రాష్ట చారిత్రపై అవగాహన లేదు. గోరెటి వెంకన్న, గద్దర్, అందెశ్రీ, తెలంగాణ రాష్ట్ర చరిత్ర కు మూల స్తంభాలు. కాషాయం కండువా కప్పుకున్న వాళ్లకే పద్మ శ్రీ అవార్డులా. కేంద్ర మంత్రిగా ఉండే అర్హత లేదు బండి సంజయ్‌కి. పద్మ శ్రీ, పద్మ భూషణ్ అవార్డులో రాష్ట ప్రభుత్వ సిఫారాస్‌ను అమలు చేయకపోవడం సిగ్గు చేటు. తెలంగాణ ప్రభుత్వంపై వివక్ష చూపిస్తున్నారు అనడానికి నిదర్శనం. కేంద్ర మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి. తెలంగాణ కవులు, కళాకారులను కీచపరించినట్లే" అని అన్నారు. బుద్ధిస్ట్ మీకు మావోయిస్టుగా మాత్రమే కనబడ్డాడా తెలంగాణ ఉద్యమకారుడు,దళిత ప్రజా ఉద్యమకారుడు కనిపించలేదా అంటూ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘన్పూర్నియోజకవర్గ తీగల నాగరాజ్ కూడా బండి వ్యాఖ్యలపై మండిపడ్డారు.

# నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి..



**పరకాల 27 జనవరి తరంగాలు**
పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి సోమవారం ఉదయం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ఆర్సి/జనవరి 27,తరంగాలు:** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పరిశీలించారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.

# ముస్లిం సోదరులకు పదవులు





**-లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా,**
**-కార్యదర్శిగా షేక్ బషీర్**
**-ఉపాధ్యక్షులుగా షేక్ సమీర్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 27(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కార్యాలయంలో ముస్లిం హక్కుల పోరాట సమితిలో ముస్లిం సోదరులు చేరడం జరిగింది. వీరికి పదవులను సైతం కట్టబెట్టారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు చాంద్ పాషా, కార్యదర్శి షేక్ బషీర్, ఉపాధ్యక్షులు షేక్ సమీర్ లను నియమించి ముస్లిం కండువాలు కప్పి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ లు మాట్లాడుతూ ముస్లిం హక్కుల పోరాట సమితిని జిల్లా కేంద్రంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ముస్లిం సోదరుల చేరిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. ముస్లింల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని కోరారు. రాజకీయాల్లో కూడా ముస్లింలకు ప్రత్యేక స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముస్లింలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు.తెలంగాణలోని గతంలో సీనియర్ మంత్రిగా పనిచేసిన షబ్బీర్ అలీకి ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.


# మెరుగైన సమాజ చోదక శక్తులు అధికారులు

**-టీజీఓ వరంగల్ డైరీ ఆవిష్కరణలో కలెక్టర్ డా. సత్య శారదా**




**వరంగల్ ప్రతినిధి, 27జనవరి, తరంగాలు :** ప్రజల సమస్యల పట్ల సకాలంలో స్పందించి పరిష్కార మార్గాలను రూపొందించి ఆచరణలో అమలు చేయడంలో గెజిటెడ్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా అన్నారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం వరంగల్ జిల్లా శాఖ డైరీని కలెక్టర్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షుడు రామి రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. వరంగల్ జిల్లా ఇతిహాసిక ,సాంస్కృతిక రంగాలలో సారవంతమైందని ,ఈ నేలలో చలన శీలతను ఉందని,అది అధికారులను మరింత ఉత్కృష్టంగా పని చేయించడానికి ఉత్ప్రేరకంగా ఉంటుందని అన్నారు.ప్రజాపాలన నిబద్ధతతో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందని,అందుకు తగిన పర్యవేక్షణ సి యం,కేబినెట్ పెద్దలు చేస్తున్నారని అన్నారు.వరంగల్ ను పారిశ్రామిక,,ఎయిర్ పోర్ట్ సౌకర్యాల ఏర్పాటులో,ఫ్లాగ్ షిప్ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వరంగల్ పరిపాలన స్ఫూర్తిదాయకంగా ఉందని ,దీనిలో అధికారుల అంకితభావం, అలుపులేని శ్రమ ఉందని అన్నారు. పనిలో దివ్యత్వం సంప్రదాయంతో మెరుగైన సమాజ నిర్మాణము జరుగుతుందని అన్నారు.దీనికి అధికారులే చోదక శక్తులు అని అన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో టీజీఓ మహత్తర పాత్ర పోషించిందని అన్నారు. టి జి ఓ సహాధ్యక్ష్యులు అనురాధ మాట్లాడుతూ 18 ఏండ్ల ప్రస్తావనలో టీజీఓ గెజిటెడ్ కేడర్ ఉద్యోగులకు ,సామాజిక భాద్యతతో సమాజానికి చేసిన సేవలను వివరించారు.వేడుకగా ,ఆలోచనాత్మకంగా ,ఉత్సహాభరిత జరిగిన ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టీజీఓ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ,రచయిత అస్నాల శ్రీనివాస్,సాంస్కృతిక కార్యదర్శి కోలా రాజేష్ కుమార్ ,జిలా కార్యదర్శి ఫణి కుమార్,కోశాధికారి ఈగ వెంకట్,హన్మకొండ నేతలు మురలీధర్ రెడ్డి,ప్రవీణ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు భాగ్యలక్ష్మి,రామ చందర్ రావు,సుధీర్ కుమార్ విజయనిర్మల,హేమలత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులు అరెస్ట్





**నల్గొండ ఆర్సి/జనవరి 27,తరంగాలు:** పార్క్ చేసి ఉన్న లారీలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్ననలుగురు నిందితులను తిప్పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు.మరో ఇద్దరు నిధితులు పరారీ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుండి రెండు ఎర్తిగా కార్లు, రూ.8లక్షల 50 వేల విలువ గల రెండు లారీలను పోలీసులు స్వాధీనం చేస్తున్నారు.1. మెండే వెంకన్న (35 సం) లారి డ్రైవర్, అయిటిపాముల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా 2.గుజ్జేంటి శ్రీనివాస్ (47 సం), లారి డ్రైవర్,అయిటిపాముల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా
ఓ3.కొరుపుల సాయి కుమార్ (28 సం), లారీ డ్రైవర్, అయిటిపాముల గ్రామం, కట్టంగూర్ మండలం, నల్గొండ జిల్లా
4.కొండా సురేష్ (35 సం), లారీ డ్రైవర్, (పరారీ), ఇనుపముల గ్రామం కేతేపల్లి మండలం, నల్గొండ జిల్లా (పరారీ)
5.అరికే రవి (48 సం), కొత్తగూడెం జిల్లా
6 షేక్ హబీబ్ రహమాన్ (27 సం), ఆటో నగర్, విజయవాడ (పరారీ) కు చెందిన వారీగా గుర్తించారు. తిప్పర్తి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాం రెడ్డి వివరాలు వెల్లడించారు. నల్గొండ పట్టణం రామ్ నగర్ కు చెందిన పాలడుగు రాజు తన లారీని తిప్పర్తి పోలీస్ స్టేషన్ పక్కన గల మార్కెట్ యార్డ్ నందు పార్కింగ్ చేశాడు.తేదీ 24 డిసెంబర్ 204 న లారీ ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకు వెళ్ళినారని బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.సీఐ శాలిగౌరారం, ఎస్ఐ తిప్పర్తి వారి పోలీస్ సిబ్బంది ఆదివారం సాయంత్రం తిప్పర్తి సెంటర్ లో నకిరేకల్ రోడ్డు వైపు వాహనా తనిఖీలు చేస్తుండగా రెండు ఎర్టిగా కార్లు నెంబర్ ప్లేట్ లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో కారులో ఉన్న నలుగురు వ్యక్తులను ఆపి విచారించగా ఇట్టి నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. నంబర్ ప్లేట్ లేని కారులో రాత్రిపూట తిరుగుతూ రహదారుల వెంబడి మీద చీకటి ప్రదేశాల్లో పార్క్ చేసిన లారీలను దొంగతనం చేసి విజయవాడలోనీ ఆటో నగర్ ఏరియాలో ఇట్టి దొంగలించిన లారీలను అమ్మి సులువుగా డబ్బులు సంపాదిస్తామని నేరాన్ని ఒప్పుకున్నారు. దింతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును చేదించిన సిఐ శాలిగౌరారం కే. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ తిప్పర్తి బి.సాయి ప్రశాంత్ ని, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి,రాము మరియు తిప్పర్తి పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అభినందించారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో తనిఖీలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి.27 )(తరంగాలు**

సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సత్య సాయి హాస్పిటల్, నిఖ్మ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ హాస్పిటల్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి హాస్పిటల్ లో వారు అంధించే సేవలకు తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా ప్రదర్శించ లేనందులకు అంతేకాకుండా ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రముగా వుండడం మూలముగా, ఆసుపత్రి యజమాన్యం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తు నోటీసులు ఇవ్వడం జరిగింది. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, బయో మెడికల్ వేస్ట్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ లు, ఆసుపత్రి లో పనిచేసే డాక్టర్ల పేర్లను బోర్డు పైన ప్రదర్శించాలని, సిబ్బందికి సంభందిచిన సర్టిఫికట్ లను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిఖ్మా హెల్త్ కేర్ ఆసుపత్రి లో రికార్డుల నిర్వహణ సరిగా లేనందున నోటిస్ లు జారీ చేశారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డులు, పెట్టాల్సిందిగా ఆదేశించారు. ఫామ్ -ఎఫ్ ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ తనికీలలో వైద్యాధికారి వెంట ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి. రాజు, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలను సంపొద్దు

-మూగజీవాలపై హత్యాకాండ కు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి

-అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే కోతుల కళేబారాలు.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 27 (తరంగాలు)**

కురవి మండలంలోని బంచరాయితండ గ్రామ పంచాయతీ పరిధిలోని మున్నేరు వాగు సమీపంలో పదుల సంఖ్యలో 70 కోతుల (వానరాలు) కళేబారాలను శనివారం రాత్రి ఘటన స్థలానికి గ్రామస్తులతో కలిసి చేరుకుని పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు దేవేందర్ మాట్లాడుతూ బంచరాయితండ సమీపంలో మున్నేరు వాగు వద్ద దుర్వాసన రావడంతో రైతులు చూడగా సుమారు 50 నుంచి 80 దాకా కోతుల కళేబారాలు కుప్పగా పోసి ఉన్నాయి అని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు కోతులను చంపేసి ఇక్కడ పడేసినట్లు భావించారు.



అటవీశాఖ అధికారులు పోలీసులు విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి మూగజీవులపై హత్యాకాండ కొనసాగిస్తున్న వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కోతులు మిరప తోటలను మొక్కజొన్న పంటలను నాశనం చేసుకున్నాయని భావించి ఆ యొక్క మూగజీవులను చంపేయకండి. దయచేసి అటవీశాఖ అధికారులను సమర్పించి ఆ యొక్క మూగజలను పట్టించి అటవీశాఖ అధికారులను ఉప్పజెప్పే చర్యలు తీసుకోవాలి కానీ ఇలా మూగజీవులను చంపేసి హత్యకాండను చేయవద్దని సూచించారు. అటవీశాఖ అధికారులు మూగజీవాలకు పండ్లు పలహారాలు అందించాలని కోరారు. అంతేకాకుండా అటవీశాఖ అధికారులు అటవీలో పండ్ల మొక్కలు నాటితే మూగజీవాల కొంత తీవ్రత తగ్గే పరిస్థితి ఉందని అన్నారు. అటవీ శాఖ నిర్లక్ష్యం వల్లే అటవీలో జీవించే కోతులు గ్రామాలలో చొరబడే పరిస్థితి ఉందని దీన్ని దృష్టిలో తీసుకొని అటవీ శాఖ అధికారులు అటవీలో పండ్ల మొక్కను పెట్టాలని అప్పుడు మూగజీవాలకు అటవీలో ఆహారం అందినప్పుడు మూగజీవాలు గ్రామాలకు వచ్చే పరిస్థితి ఉండబోదని తెలిపారు. ఈ యొక్క విషయాన్ని తక్షణమే అటవీశాఖ అధికారులు స్పందించి అటవీలో పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇకనుండి సహజీవనానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 27 (తరంగాలు)**



ఇకపై సహజీవనం చేయాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి. అంతేకాక అన్ని మతాల పెళ్లిళ్లకు ఇప్పటినుంచి ఒకటే రూల్ వర్తించనుంది. ఈ రూల్ ఈరోజు నుంచి అమల్లోకి రానుంది. అవును వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకేతరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి (యు సి సి) జనవరి 27,సోమవారం నుండి ఉత్తరాఖండ్ లో అమల్లోకి రానుంది. గతేడాది ఫిబ్రవరిలో ఈ విధానాన్ని ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ బిల్లును తాము కూడా తీసుకొస్తామని రాజస్థాన్ ఇప్పటికే ప్రకటించింది. అయితే తాజాగా ఈ విషయాన్ని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ధ్రువీకరించా రు. దేశంలో యూసీసీని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ అవతరించనుందని అన్నా రు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు, విధానాల ను పూర్తి చేశామన్నారు. ఈ చట్టం అమలుపై సంబంధిత అధికారులకు శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు. మీడియాతో మాట్లాడిన ధామి.. యూసీసీ అమలు వలన అన్ని మతాలు, కులాలు ఒకేథాటిపైకి వస్తాయన్నా రు. ఎలాంటి వివక్ష ఉండదని వివరించారు. పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని వెల్లడించారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో యూసీసీను అమలు చేస్తామని మాట ఇచ్చా మని.. ప్రధాని మోదీ నాయ కత్వంలో ఎన్నికల్లో గెలి చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం అనుగుణంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఉత్తరాఖండ్ లో ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ యూసీసీ నే బీజేపీ ప్రధానాస్త్రంగా ఉంటోంది. ఎట్టకేలకు ఈ సారి అమలు చేసేందుకు మార్గం సుగమమైంది.

# వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి

-నూతన జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం..




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 27 (తరంగాలు)**



అపార్ అనేది ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీని సూచిస్తుంది, ఇది భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించబడిన ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ. అపార్ కార్డు భారతదేశంలోని ప్రతి విద్యార్థికి తప్పనిసరి అపార్ కార్డ్ అనేది పూర్తిగా ఆధార్ కార్డును పోలి ఉంటుంది మరియు ఆధార్ లో ఉన్న వివరాలు మాత్రమే అపార్ కార్డులో ఉంటాయి మీ పాప / బాబు వివరాలు వారి ఆధార్ కార్డులో బర్త్ సర్టిఫికెట్ మరియు స్కూల్ రికార్డు ను పోలి ఉండేలా చూసుకోగలరు. (ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా) ఇంతకు ముందు వేరే ఏదైనా స్కూల్లో చదివితే అక్కడి సర్టిఫికెట్లతో కూడా సరిపోయేలా చూసుకోగలరు. (ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా) ఆధార్ కార్డులో ఉన్న వివరాలు తప్పుగా ఉన్నట్లయితే వెంటనే వివరాలను మార్చుకోగలరు, లేకపోతే విద్యార్థికి అపార్ కార్డు జెనరేట్ చేయటంలో సమస్యలు ఎదురవుతాయి. ఈ సమయంలో ఏవైనా తప్పులను సవరించుకోకపోతే, మున్ముందు మార్చుకోవాలంటే చాలా సమస్యలు ఎదురవుతాయి. అపార్ జెనరేట్ అయిన విద్యార్థికి మాత్రమే మా స్కూల్ నుండి ఏదైనా సర్టిఫికెట్ (అపార్ లో ఉన్న వివరాలతో) ఇవ్వడం జరుగును. తల్లిదండ్రులు ఈ సందేశం అత్యంత ముఖ్యమైనదిగా భావించి స్కూల్ యాజమాన్యంకు సహకరించగలరు ఇట్లు పాఠశాల యాజమాన్యం మహర్షి విద్యాలయం మహబూబాబాద్

# మహిళలు ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా ఎదగడమే లక్ష్యం...

-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల 27 జనవరి తరంగాలు**

సోమవారం హనుమకొండ పట్టణ కేంద్రంలోని ఆర్ న్ బి గెస్ట్ హౌస్ లో పరకాల నియోజకవర్గ పరిధిలోని డి ఆర్ డి ఏ, ఎస్.ఈ.ఆర్. బి అధికారులతో మహిళా డైరీల ఏర్పాటు గురించి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పరకాల నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో నాణ్యమైన పాల ఉత్పత్తులు అందించేందుకు, అదేవిధంగా మహిళలకు ఆర్థిక ఉపాధి గ్రామాలలోనే కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం త్వరలో ఏర్పాటు చేయబోయే సొసైటీల రిజిస్ట్రేషన్ కి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాలలో ఉన్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుట అలాగే వారిని వ్యాపారవేత్తలుగా తయారు చేయనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం లు ,ఏపీఎం లు, సీసీలు, పాల్గోన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి స్థల పరిశీలన

-స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

-మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది

-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల 27 జనవరి తరంగాలు**

సోమవారం రోజున పరకాల నియోజకవర్గం లోని గీసుగొండ, ఆత్మకూరు, దామెర, నడికూడ మండలాలలో పర్యటిస్తూ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి వాటిలో సోలార్ సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఇందుకోసం ఆర్థిక చేయూతను అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. సంగెం లో మినీ ఇండస్ట్రియల్ పార్క్ లో ఏర్పాటు చేసి తద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు ట్రైనింగ్ ఇప్పించి, మార్కెటింగ్ నైపుణ్యాలు నేర్పించి, వారు తయారు చేసిన ఉత్పత్తులను స్థానికంగా రాష్ట్రవ్యాప్తంగా విక్రయించుటకు తగుప్రణాళికలు చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు, మాజీ ఎంపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సమన్వయ కమిటీ సభ్యులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 27, (తరంగాలు):**

యూ పి ఎస్ పెన్షన్ విధానానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అమలు పరచబోతున్న యూ పి ఎస్ పెన్షన్ విధానాన్ని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయబోతున్న తరుణంలో సీపీఎస్ నుండి యూ పి ఎస్ పెన్షన్ విధానం కాకుండా నేరుగా పాత పెన్షన్ ఓపిఎస్ విధానాన్ని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ అమలు పరచాలని డిమాండ్ చేస్తూ ఈ రోజున మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారు మెమోరండము అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కే సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి యు రామారావు,రాష్ట్ర బాధ్యులు బి. పెద్దిరెడ్డి, మండల కార్యదర్శి భాస్కర్, జడ్పీ ఎస్ ఎస్ జఫర్గడ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

# ఉత్తమ సామాజిక సేవకురాలుగా డాక్టర్ అనితా రెడ్డి





## ఘనంగా సన్మానించిన భీమారం లయన్స్ క్లబ్

**హనుమకొండ,27జనవరి, తరంగాలు :** కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ అండ్ అడ్వైజర్,అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డిని బెస్ట్ సోషల్ సర్వీసర్ గా భీమారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం హన్మకొండ భీమారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ లయన్స్ మెంబర్ మనోహర్ రావు,క్లబ్ మెంబర్స్ రవీందర్ రావు తదితరుల చేతుల మీదుగా డాక్టర్ అనితా రెడ్డి ని బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ గా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ డాక్టర్ అనితా రెడ్డి ప్రజలకు వందల సంఖ్యలో గ్రామస్థాయి నుండి నగర,రాష్ట్రస్థాయి వరకు అవగాహన సదస్సులు, అనాథలకు, దివ్యాంగులకు, వృద్దులకు, మహిళలకు , అవసరార్దులకు గత 30 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ గా గుర్తించి సన్మానించామని తెలిపారు.డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు గుర్తించడం అంటే అది ఎంతో గౌరవప్రదమైనదిగా భావిస్తున్నానని, సంతోషంగా ఉందన్నారు.ఇక ముందు కూడా తనకు చేతనైనంత మంచి పనులు సమాజానికి, అవసరార్దులకు చేస్తానని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు.

## ఆలేరు ఒకటవ వార్డు కౌన్సిలర్నీ సన్మానించిన గణేష్ నగర్ కమిటీ సభ్యులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్ రెడ్డినీ గణేష్ నగర్ కమిటీ సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొనకొండ లాస్య కృష్ణ, శ్రీలత,రోజా, నాగమ్మ,దారపు శంకర్,ఎండీ బాబా,టి యాదగిరి,బి రమేష్, మద్దెల తిరుపతి ,భాను,కే రాకేశ్, బి కృష్ణ, డి శివ, జి తరుణ్, ఎన్ రాజు,ఎస్ సాయి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకుగాను డాక్టర్ రామ్మూర్తికి ప్రశంసలు



**వర్దన్నపేట,27జనవరి,తరంగాలు :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు రంగాలలో సేవలు అందించిన వారికి వరంగల్ కలెక్టరేట్ లో అవార్డులను ప్రధానం చేశారు.వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తికి (డిసిహెచ్ఎస్) వైద్య విభాగంలో ఉత్తమ ఉద్యోగ అవార్డును జిల్లా ఉన్నతాధికారులు అందజేశారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా అవార్డును,ప్రశంస పత్రాన్ని అందించారు.ఆయన వర్ధన్నపేట హాస్పిటల్ లో అదనంగా 30 పడకల ఆసుపత్రి కోసం కృషి చేసినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవకు గాను ఈ అవార్డును ప్రకటించారు.ఈ అవార్డు జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తికి రావడంతో వైద్యులు,జిల్లా వైద్య శాఖ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## వైయస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేత





**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో సంక్రాతి పండగ సందర్బంగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి వైయస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు .గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ ఫౌండేషన్ సభ్యులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాటలను వక్రీకరించిన వ్యక్తిపైన పోలీసులకు ఫిర్యాదు




**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలను ఎడిట్ చేసి అసభ్యకరమైన అర్థాలు కల్పించేలా భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎంపీని అవమానం కలిగించేలా పోస్టులు పెట్టి కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసిన అబ్బా సాయికుమార్ అనే బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అబ్బా సాయిరామ్ అనే"ఎక్స్" అకౌంట్ కు సంబంధించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు కోరుతూ ఆత్మకూర్(ఎం)మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసీ నాయకులు అడ్వకేట్ యుగంధర్, కానుకుంట్ల యాదగిరి,చితర్ల అనిల్, ఎలిమినేటి మురళీకృష్ణ, గుండెగాని కిరణ్ కుమార్,యాస మురళి, లోడి మహేష్, విద్యాసాగర్,హైమద్,గడ్డం హరీష్,కోల మనోజ్, గట్టు రాజు,బత్తిని సాయి,ఎలిమినేటి అభినయ్,దీగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పోలీసు అవార్డు అందుకున్న యానాల ముత్యం రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం ముసిపట్ల గ్రామం ముద్దుబిడ్డ యానాల ముత్యం రెడ్డికి ఇండియన్ పోలీస్ అవార్డు రావడం మా ముసిపట్ల గ్రామానికి గర్వకారణంగా ఉంది. వారికి మా గ్రామం నుంచి హార్దిక శుభాకాంక్షలు తెలుపుచున్నామని ముసిపట్ల గ్రామస్తులు అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్**




**అడవిదేవులపల్లి, 27తరంగాలు:** ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. అడవిదేవులపల్లిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మ భరోసా,పథకాల కార్యక్రమంపై ఏర్పాటు చేసిన గ్రామసభలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ ఇది నిరంతర పక్రియ ఎవరు ఇబ్బందులు పడకుండా దరఖాస్తులు ఇవ్వ వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి డిసిసి శంకర్ నాయక్ గారు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ గారు తహసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ శ్యామ్ పంచాయతీ కార్యదర్శి పి దుర్గయ్య అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## మల్లన్న ఉత్సవాల్లో పాల్గొన్న తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపుర్ గ్రామంలో సోమవారం రోజున మల్లన్న పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ సూపర్ చేర్మెన్ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనవత్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, వీరారెడ్డిపల్లి ఎంపిటిసి కానుగంటి శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యక్షుడు రాజారామ్, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ అధ్యక్షుడు బూడిద రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు, ఎరుకల వెంకటేష్ గౌడ్, కిషన్ యాదవ్,విగ్నేష్ గౌడ్,బింగి శ్రీధర్ గౌడ్, వలందాస్ బాలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు రమేష్,గౌడ్ నీలం సునీల్,వొంకరి ప్రసాద్, కొండల్, గణేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాంగల బాలకృష్ణ , యూత్ ఉపాధ్యక్షుడు, శ్రీశైలం,బానోత్ వినోద్ నాయక్, మరియు మండల మల్లేష్ నాయకులు భూక్యా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ, ధర్మ నాయక్ మాజీ సర్పంచ్ గోవింద్,వివేక్ గౌడ్,శ్రీనూ వర్కింగ్ ప్రెసిడెంట్,జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ చేసిన

**మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహా రెడ్డి**




**మిర్యాలగూడ ఆర్సి, 27జనవరి, తరంగాలు** మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన ఆవుల అనంత రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలలోని పేద విద్యార్థులకు ప్లేట్లు పంపిణి చేశారు .ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి హాజరై ఆయన చేతులు మీదుగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా తిప్పన మాట్లాడుతూ పేద ద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన దాత ఆవుల అనంతరెడ్డి ని అభినందించారు.విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని,మన గ్రామానికి, మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు . కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మేడసు చరిత సురేందర్ రెడ్డి,పోట్ల వెంకటేశ్వర్లు,ట్రెస్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,శేఖర్ రావు,చిన్న అంజయ్య, వెంకన్న, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, రవి, ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# అన్ని రంగాలలో మాదిగ,మాదిగ ఉపకులాలాలకు తీరని అన్యాయం

-ఎమ్మార్పీఎస్ లక్ష డప్పులు, వేయి గొంతుల సభకు మాస్ మద్దతు

-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్



**వరంగల్ ప్రతినిధి ,27జనవరి,తరంగాలు :** మాదిగ, మాదిగ ఉప కులాలు అన్ని రంగాలలో తీరని అన్యాయానికి గురవుతున్నారని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు.సోమవారం వరంగల్ నగరంలోని హంటర్ రోడ్డు ప్రాంతంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో జరగనున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తలపెట్టిన లక్ష డప్పులు,వేయి గొంతులు భారీ సభకు మాదిగల ఐక్య సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభ విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల సంఘం తరపున హర్షం వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏబీసీడీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్, నాయకులు ధర్మారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి..

-అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో..

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 27 (తరంగాలు)** సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారి కలిసి సంబంధిత జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులు తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులలో కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో త్రాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని పాఠశాలకు బోర్ సాంక్షన్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. కేసముద్రం మండలం తౌర్య తండా కు చెందిన వాంకుడొతు గణేష్ కారోబార్ గా గత మూడు సంవత్సరాలుగా తాత్కాలికంగా పనిచేయుచున్నానని గత ఎనిమిది నెలలుగా వేతనం అందక కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉందని పాత బకాయిలతో పాటుగా నెలవారీ వేతనాన్ని సమయానికి ఇప్పించేందుకు దరఖాస్తు చేసుకున్నారు.గార్ల మండలం సీతంపేట కు చెందిన గుమ్మడి రాజు తన అన్న గుమ్మడి మహేష్ స్థానిక మండల ఎం.పి.డి.ఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తూ ఈ మధ్య కాలంలో అకారణంగా మరణించాడని తన తల్లిదండ్రులు తనపై ఆధారపడినందిన అట్టి ఉద్యోగం తనకు ఇప్పించాలని కోరారు.ఈ విధంగా వివిధ సమస్యలపై మొత్తం ( 165 ) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సిపివో సుబ్బారావు, ఏ.డి సర్వే ల్యాండ్ అధికారి నరసింహా మూర్తి,డి.పి.ఓ హరిప్రసాద్,గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డి.ఎస్.ఓ ప్రేమ్ కుమార్, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణ వేణి, ఎల్.డి.యం ఆర్.సత్యనారాయణ మూర్తి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయండి

-బీసీ జేఏసీ,మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు...



**తరంగాలు ప్రతినిధి జనవరి 27** మంచిర్యాల జిల్లా లోని శ్రీ హర్ష కాలేజ్ నందు బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 తారీఖున ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వరంగల్ లో జరుగు బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయవలసిందిగా పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని,బీసీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్ రద్దు చేయాలని, బీసీల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం తేవాలని,బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని,చేతి కులవృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలని,బీసీ పేద బిడ్డలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని,దేశవ్యాప్తంగా కూడా కుల జనగణను చేయాలని, చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ జరుగుతున్న బీసీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయవలసిందిగా మంచిర్యాల జిల్లాలో ఉన్న బీసీ ప్రజలను, మేధావులను, విద్యార్థులను, యువకులను,మహిళలను వేలాది గా వరంగల్ కు తరలి వెళ్లి మన బీసీల సత్తాను చాటాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిసిజేఏసీ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు, బీసీ యునైటెడ్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్, బీసీ జేఏసీ నాయకులు,జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్,తీన్మార్ మల్లన్న మంచిర్యాల జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ,బీసీ జేఏసీ జిల్లా నాయకులు గజ్జెల్లి వెంకటయ్య,బీసీ నాయకులు మాజీ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్,పెరిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పెట్టం లక్ష్మణ్,నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కంది శ్రీనివాస్,బీసీ జేఏసీ జిల్లా యువజన నాయకులు పిట్టల రవీందర్,పెద్దల చంద్రకాంత్,ఎండీ లతీఫ్,తీన్మార్ మల్లన్న టీమ్ జనరల్ సెక్రెటరీ రాజశేఖర్,వైస్ ప్రెసిడెంట్ దివాకర్,జిల్లా సెక్రటరీ దీపక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుడికి గాయాలు

ఆసుపత్రికి తరలించిన గ్రామస్థులు



**వర్ధన్నపేట,27జనవరి, తరంగాలు :** తాటి చెట్టుపై నుండి జారి పడి కల్లు గీతా కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన సట్ల రఘు (30) అనే గీతా కార్మికుడు రోజు మాదిరిగా వృత్తిలో భాగమైన కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడి తీవ్ర గాయాలు అయ్యాయి.దీంతో గాయాలపాలైన గీతా కార్మికుడిని అక్కడే ఉన్న గీతా కార్మికులు,గ్రామస్థులు వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. పేద కుటుంబానికి చెందిన గీతా కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు,బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

# ఆరోగ్య తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి ,27జనవరి,తరంగాలు :** సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామానికి చెందిన తిరుపతయ్యకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 4 లక్షల రూపాయల విలువ గల చెక్కును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్




**హన్మకొండ ప్రతినిధి జనవరి 27 (తరంగాలు)** 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కు వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ పక్షాన జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలో మొదటిసారిగా పంచాయతీ సెక్రటరీల సేవలను గుర్తించి,వారికి ప్రాధాన్యత ఇస్తూ అధిక సంఖ్యలో జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డులు ఇచ్చినందుకుగాను వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ పక్షాన జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం,పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు యాకూబ్ నాయక్, దయ్యాల సదానందం,నాయకులు రఘు,అశోక్,కక్కెర్ల సదానందం, రజిత,స్రవంతి,మెడికల్ ఫోరం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్,జిల్లా నాయకులు యూసుఫ్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి లీగల్ సెల్ మీటింగ్ నిర్వహణ పై సమీక్ష

లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధికి ఘన సన్మానం



**హన్మకొండ ప్రతినిధి జనవరి 27 (తరంగాలు)** ఖమ్మం జిల్లా కోర్టు కు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్ న్యాయవాదికి ఖమ్మం కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు సోమవారం సాయంత్రం కోర్ట్ ఆవరణలో శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటి,రెండవ తేదీన నిర్వహించనున్న మీటింగ్ కు రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ రాక సందర్భంగా ఖమ్మం లీగల్ సేల్ న్యాయవాదులతో కలిసి సమీక్షించడం జరిగింది.రాష్ట్రస్థాయి లీగల్ సెల్ మీటింగ్ ను విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్,మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లెపల్లి బసవయ్య,సీనియర్ కాంగ్రెస్ న్యాయవాదులు డోన్వత్ వెంకయ్య,బాజీ జాలావతి,హారిక, చార్లెస్ వినయ్,సలావుద్దీన్,జీ.వీ లక్ష్మీనారాయణ,తెల్లాకుల రమేష్ బాబు,ధర్మేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటలో ఘనంగా ప్రపంచ ఎలక్ట్రికల్ డే



**హన్మకొండ ప్రతినిధి జనవరి 27 (తరంగాలు)** ప్రపంచ ఎలక్ట్రికల్ డే సందర్భంగాకాజీపేట బాపూజీ నగర్ చౌరస్తాలో కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 47 వ డివిజన్ అధ్యక్షులు మైసారపు సిరిల్ లారెన్స్ వచ్చి జెండా ఎగరవేసి,కేక్ కటింగ్ చేశారు అనంతరం లారెన్స్ మాట్లాడుతూ...థామస్ హల్వా ఎడిసన్ బల్బ్ కనిపెట్టిన రోజున ప్రపంచ ఎలక్ట్రిషన్ డే గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజిపేట్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడు పోగుల జాక్సన్,ప్రధాన కార్యదర్శి భాస్కర్,కోశాధికారి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బైరి శేషాద్రి, సురేష్,రఫీ,శ్రీనివాస్,రమేష్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జయపురం గ్రామ దేవస్థాన చైర్మన్‌గా అశోక్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**తరంగాలు,జనవరి 27 నర్సింహులపేట** మండలంలోని జయపురం గ్రామ శ్రీ వేణుగోపాల స్వామి, సీతారామస్వామి దేవస్థాన చైర్మన్ గా నెలకుర్తి అశోక్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాటు పడతానని దేవుని కళ్యాణ మహోత్సవన్ని ఘనంగా నిర్వహిస్తనని,ఈ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నెలకుర్తి నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి, సత్తిరెడ్డి,రావుల శ్రీనివాస్, బొల్లం వాసు, ఐలయ్య లింగారెడ్డి, మాజి సర్పంచ్ యాకన్న, బిక్షం తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పలువురి లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం రోజు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,బత్తిని ఉప్పలయ్య గౌడ్,ఎద్దు వెంకన్న,బీసీ సెల్ పట్టణ అద్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, బూడిది రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే వ్యక్తి గత సహాయకులు ఆది మూలం సురేష్ పుట్టినరోజు



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న వ్యక్తి గత సహాయకులు (పిఆర్వో) ఆదిమూలం సురేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆలేరులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ మరియు దత్తాయపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం,యువజన కాంగ్రెస్ మండల నాయకుడు జిట్ట కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించిన మద్దెల మంజుల నాగరాజు




**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు ఆధ్వర్యంలో నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని ఎంపీడీవో జితేందర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంజుల నాగరాజు మాట్లాడుతూ రేషన్ కార్డులు,రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు, ఈ సంక్షేమ పథకాల ఇంటింటి సర్వే తప్పుల తడకగా ఉందని రీసర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జంగయ్య, కళ్లెం అశోక్ రెడ్డి, నరసింహ చారి, కంచి అంజయ్య, కోన అశోక్, కళ్లెం శ్రీకాంత్ రెడ్డి, గుండు రాజారెడ్డి, దొడ్డారపు సురేష్, బండారి లక్ష్మయ్య, కొండయ్య, కంచి నరసింహ, కంచి రమేష్, మహిళా నాయకులు ప్రేమలత, పర్వతమ్మ, ధనమ్మ, కంచి సుశీల, కంచి భాగ్య, చంద్రకళ, భూలక్ష్మి, అలివేల, కలుకూరి బాలమ్మ, సుమలత ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,బాధితుల తరఫున పోరాడుతున్నందుకు మాజీ సర్పంచ్ మంజుల నాగరాజుకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం నగదు బదిలీ ప్రారంభించాలి

-గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు దుర్గం యాదమల్లు



**ఆలేరు ఆర్సీ, జనవరి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో గొర్రెల మేకల పెంపక దారుల సహకార సంఘం అధ్యక్షులు మరియు మండల నాయకులు దుర్గం యాద మల్లు యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పదేళ్లపాటు ఉన్నటువంటి కెసిఆర్ ప్రభుత్వం గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ఒక దృఢ మైన సంకల్పంతో గొర్రెల పంపిణీ పథకం ప్రవేశ పెట్టి మొదటి విడత పంపిణీ చేసి గొర్రెలు ఆరోగ్యకరంగా ఉండడానికి వాటితో పాటు గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు మరియు గాలికుంటు వ్యాధికి మరియు పిపిఆర్ తదితర రోగాలకు ప్రతి మూడు ఆరు నెలలకు ఒకసారి వ్యాక్సిన్ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవడం జరిగింది. తదుపరి గత సాధారణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో రెండో విడత గొర్రెల పంపిణీ సంబంధించి లబ్ధిదారులకు నగదు బదిలీ పథకం ఇస్తామని ప్రకటించి రకరకాలుగా ఎన్నో మాయమాటలు చెప్పి అధికారకములోకి వచ్చి సంవత్సరం గడిచిపోయి రెండవ సంవత్సరం మొదలైనప్పటికీ ఇంతవరకు ఆ యొక్క గొర్రెల పంపిణీ పథకం అనే మాట పక్కన పెట్టి మరిచిపోయి జాడ పత్తా లేకుండాపోయింది. కనీసం ఆ యొక్క గొర్రెలకు నట్టలనివారణ మందు కానీ వ్యాక్సినీ గాని వివిధ రోగాలకు ఏ యొక్క మందులు సరఫరా చేయక గొల్ల కురుమలను మోసం చేశారని విమర్శించడం జరిగింది. కావున మరియు మన ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య ఇదే సామాజిక వర్గానికి చెందినవారు కాబట్టి తక్షణమే స్పందించి రాష్ట్రముఖ్యమంత్రితోని చర్చించి రాష్ట్రములోని గొల్ల కురుమల అందరికీ హామీ ఇచ్చిన మాట ప్రకారమే ఆ యొక్క రెండవ విడత గొర్రెలపంపిణీ పథకం నగదు బదిలీ పథకం ప్రారంభించి మరియు గొర్రెలకు మరియు గొర్రెల పెంపకదారులకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించి గొర్రెలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నటల నివారణ మందు కాలి కుంటూ వ్యాధి తదితర రోగాలకు సంబంధించినటువంటి మందులు సరఫరాచేసి గొర్రెల పెంపకదారులకు న్యాయం చేయగలరని ఎమ్మెల్యేని మరియు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# మన లక్ష్యం.. విజయం వైపు ఉండాలి









-మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంగళకుర్తి విద్యాసాగర్

-చదువు ఉంటే ఆస్తి ఉన్నట్లే

-సింగరేణి కంపెనీ చైర్మన్ బలరాం

-చదువు ఉంటే ఆ కుటుంబములో సంతోషాలే

-సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్

-ఆత్మహత్యలు వద్దు.. చదువే ముద్దు

-సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 27(తరంగాలు):** విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ ముందుకు పోతే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంగళకుర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్బులో ఏర్పాటుచేసిన "విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు" సెమినార్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ముందుకు పోవాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంతంగా రాసే విధంగా ప్రణాళిక ముందుగానే రూపొందించుకోవాలని పేర్కొన్నారు. కారణంగా మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఎంత కష్టమైనా చదువును కొనసాగించాలని ఆ చదువు ఉంటే ఆస్తి ఉన్నట్లేనని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి గమనించి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు న్యూస్ పేపర్లను చదివి విజ్ఞానాన్ని మరింత పెంచుకోవాలి అన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలనుకునే వారంతా బాగా కష్టపడాలన్నారు. ఎంతోమంది పరీక్షలు రాస్తే కొందరు మాత్రమే ఐఏఎస్ ఐపీఎస్ విభాగాల్లో విజయాలు సాధిస్తారని అన్నారు. మనం ఏదైతే గోల్ ను ఎంచుకున్నామో ఆగోల్ ను రీచ్ అయ్యేవిధంగా శ్రమించాలన్నారు. విద్యార్థులకు ఎంతసేపు మంచి ఆలోచనలే రావాలా తప్ప చెడు ఆలోచనలు రాకూడదన్నారు. విద్యార్థులంతా బంగారు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని విద్యాసాగర్ పేర్కొన్నారు. ఇష్టపడి చదవండి...ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం అన్నారు. తాను చిన్నతనంలో చదువుకోవడానికి ఎంతో కష్టపడడం జరిగిందని అయినప్పటికీ చదువును మధ్యలో ఆపకుండా ముందుకు సాగడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు. చదువు ఉంటేనే సమాజం గుర్తిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో వారి పిల్లలను చదివిస్తుంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువుల్లో రాణిస్తే వారిలో సంతోషం అంతా ఇంత ఉండదని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కలలను పిల్లలు నిజం చేసి వారిని సంతోషపరచాలని సూచించారు. చదువు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని అనేకమందికి సేవలు కూడా చేయవచ్చు అన్నారు. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఎటువంటి ఆత్మహత్యలు చేసుకోకుండా ముందుకు వెళ్లి లక్ష్యాలను సాధించాలని సూచించారు. కష్టాలు ఉన్న చదువును కొనసాగించండి....ఎన్ని కష్టాలు ఉన్నా చదువులు మాత్రం కొనసాగించి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యూరో వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. విద్యార్థులకు ఎటువంటి కష్టనష్టాలు వచ్చినా తల్లిదండ్రులతో స్నేహితులతో తమ సమస్యలను పంచుకోవాలని పేర్కొన్నారు. సమస్యలతో పోరాడుతూ విద్యలో రాణిస్తే భవిష్యత్తుకు తిరుగుండదని మురళీకృష్ణ అన్నారు.చదువు ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుంది...చదివి ఉంటే ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ అన్నారు. విద్యార్థులకు ఎంతసేపు లక్ష్యంపైనే గురి ఉండాలని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం సరైన కాదన్నారు. తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు విద్యార్థులు శ్రమించి విజయాలు సాధించాలని తెలిపారు.ఆత్మహత్యలు వద్దు.. లక్ష్యాలే ముద్దు...ఇటీవల కాలంలో కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా విద్యార్థులు తమ ఎన్నుకున్న లక్షల పైనే దృష్టి పెట్టి ముందుకు పోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ అన్నారు. మనకు చదివే ఒక ఆయుధమని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి గమనించాలన్నారు. చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు సైతం విద్యార్థులు చేయాలన్నారు. ఇటు చదువు అటు సేవల వల్ల సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని విద్యార్థులకు కోటా శివశంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంగా శ్యామ్ చందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజేష్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ జీవన్ కుసుమ నవీన్ కుమార్ పట్టణ నాయకులు అబ్దుల్ రహేమాన్ మహిళ దుర్గ భవాని స్వరూప రాణి విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కోట శివ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్ గ్రాండ్ గా విజయవంతం కావడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది.



## పెళ్లి తరువాత కూడా
# గ్లామర్‌తో రెచ్చగొడుతున్న శోభిత


అక్కినేని నాగచైతన్య సమంత డివోర్స్ తర్వాత, శోభితా దూళిపాళ్ల తెరపైకి వచ్చింది. వీరి విడాకుల అనంతరం ఈ బ్యూటీ పేరు సోషల్ మీడియాలో ఎప్పుడూ వైరల్ అవుతూనే వచ్చింది. చైతూ, శోభితా ప్రేమలో ఉన్నారంటూ అనేక వార్తలు వచ్చాయి.ఇక వీటన్నింటి మధ్య ఆ వార్తలనే నిజం చేస్తూ నాగచైతన్య, శోభితను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని కోడలిగా మారిన తర్వాత శోభిత అందం విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా తన గ్లామర్ ఫొటోలతో నెట్టింట్లో తెగ రచ్చ చేస్తోంది.దీంతో ఏంటీ శోభితా సమంతను బీట్ చేయాలని చూస్తుందా ఏంటీ... నాగచైతన్యకు భార్య అయిన తర్వాత గ్లామర్ తో అందాల ట్రీట్ ఇస్తుంది అంటున్నారు కొందరు.మరికొందరేమో, సమంత గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తే తప్పు పట్టారు, మరి ఇప్పుడు శోభితా చేసేది కరెక్ట్‌నే అక్కినేని కోడలు అయిన తర్వాత హద్దులు దాటి మరి గ్లామర్ అరాచకం సృష్టిస్తుంది. ఇదేంటి అంటూ ప్రశ్నిస్తున్నారు.



# వారి ప్రవర్తన బాగాలేదు : మంచులక్ష్మి

టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతేకాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్‌ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలంటేవేధించారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా? ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలుగుతున్నారు? అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ట్రైలర్ రిలీజ్‌కు తండేల్ రెడీ





టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య – సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్. చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# అందంతో కట్టిపడేస్తున్న ఈషారెబ్బ

నెట్టింట్లో ఎప్పుడూ తన గ్లామర్ ఫొటోలతో రచ్చ చేసే ముద్దుగుమ్మల్లో ముందు వరసలో ఉంటుంది బ్యూటీ ఈషా రెబ్బ.ఈ బ్యూటీ అంతక ముందు తర్వాత అనే సినిమాతో తెలుగ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం తక్కువే అని చెప్పాలి. అందం, అభినయం ఎంత ఉన్నా, అవకాశాల్లో మాత్రం చివరి ప్లేస్‌లో ఉంటుంది. ఈ అందాల తార. ఎప్పుడూ మంచి అవకాశాల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంటుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో చీరకట్టులో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఈషా స్లీవ్ లెస్ జాకెట్ ధరించి, చీరలో చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.



## హరిహరివీరమల్లులో బాబీ
# బాబీ డియోల్ ఫస్ట్‌లుక్ రిలీజ్





నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా రెండు పార్ట్‌లుగా రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ పార్ట్ శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుంది. మరోవైపు ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను వదిలిన చిత్రబృందం తాజాగా విలన్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. బాబీ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**